




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 30

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 6 జూన్ 2025


## దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఫెస్ట్ - మంత్రి కొల్లు రవీంద్ర






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉంది దక్షిణ భారత దేశంలోనే ఇది అతి పెద్ద ఫెస్ట్ టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నాం 2018లో బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించాం.. కానీ గత పాలకులు నాశనం చేశారు.బీచ్ లోకి రావడానికి కూడా లేకుండా అడ్డుకున్నారు ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి ఈ సభ ద్వారా తొలి అడుగు వేశాం. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశాం అమరావతిలోని



అసెంబ్లీ నమూనాను ఫెస్టివల్ వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు చేసుకున్నాం పింగళి వెంకయ్య ని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు చేసుకున్నాం మూడు రోజుల పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా గ్లైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీ బాల్, కయాకింగ్ సహా అనేక ఏర్పాట్లు చేశాం దేశంలో అన్ని రుచులు ఒకే చోట అందించబోతున్నాం స్వదేశీ దర్శన్ కింద నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి హెూటల్స్, రిసార్ట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. బందరు పోర్టు పూర్తి చేసి బందరు భవిష్యత్తుని మారుద్దాం వేడుకలకు విచ్చేసిన వారికి మన ఆతిథ్యం ఎలా ఉంటుందో చూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

- 2లో




## మొక్కలు నాటిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి








**అమరావతి,కలంకౌంటర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ . రాజధాని ప్రాంతం అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో మొక్కలు నాటిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి. ఈ సందర్భంగా స్టాల్స్ సందర్శన. అనంతరం వన మహోత్సవ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్








# అద్భుత పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్

- మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ చేతుల మీదుగా అట్టహాసంగా మసులా బీచ్ ఫెస్టివల్ -2025 ప్రారంభం
- ఫెస్టివల్ ఏర్పాట్లను చేసిన మంత్రి కొల్లు రవీంద్ర, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించిన మంత్రి దుర్గేష్
- సమగ్ర బీచ్ ఫెస్టివల్ గా రూపొందించిన తీరును కొనియాడిన మంత్రి కందుల దుర్గేష్
- బీచ్ ఫెస్టివల్ విజయవంతం కావాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్











**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మసులా బీచ్ ఫెస్టివల్ తో బందరు కొత్త రూపు సంతరించుకుందని, త్వరలో ఈ ప్రాంతాన్ని అద్భుత పర్యాటక కేంద్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి సముద్రతీరంలో మసులా బీచ్ ఫెస్టివల్ -2025 ను ఎక్సైజ్ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ అట్టహాసంగా ప్రారంభించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పర్యాటక శాఖ,ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ కళా, సాంస్కృతిక వైభవం వెలుగొందేలా 'మసులా బీచ్ ఫెస్టివల్ - 2025' కు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారు. అంతేగాక అమరావతి ఐకానిక్ టవర్, అసెంబ్లీ ఆకారంలో తయారు చేసిన ముఖ ద్వారం (గేట్ వే ఆఫ్ అమరావతి) ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు.వివిధ సముద్ర జీవుల్ని పోలిన ఆకారాలు, కయాకింగ్, కనోయింగ్ వంటి జలక్రీడలు, పారా గ్లైడింగ్ తదితర గేమ్స్ ఆకట్టుకునే రీతిలో సందర్శకులను ఆకర్షించేలా ఏర్పాటు చేయించిన మంత్రి కొల్లు రవీంద్రను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మసులా బీచ్ ఫెస్టివల్ మనసు దోచేలా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని బీచ్ ల గురించి మాట్లాడుతున్నారు అదే సందర్భంలో మంగినపూడి బీచ్ అభివృద్ధి గురించి మాట్లాడమని మంత్రి కొల్లు రవీంద్ర పలు సందర్భాల్లో తనను నిలదీశారని పేర్కొన్నారు. మసులా బీచ్ ఫెస్టివల్ కు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి కొల్లు రవీంద్ర అద్భుత ఏర్పాట్లు చేయడం ఆనందాన్నిచ్చిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, పీఎంల సహకారంతో మచిలీపట్నం బీచ్ ను అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకునేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అఖండ గోదావరి, గండికోటల పర్యాటక ప్రాజెక్టులను చేపట్టామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని చారిత్రాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరించి అద్భుతంగా తీర్చిదిద్దనున్నామన్నారు. సూర్యలంక బీచ్ ను రూ.97 కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షింగ్ షెకావత్ ను కలిసిన సందర్భంలో రాష్ట్రానికి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులను కేటాయించేందుకు సుముఖంగా ఉన్నారన్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్ లు సిద్ధం చేయమన్నారని తెలిపారు. అందులో ఒకటి మంగినపూడి ప్రాజెక్టు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ అంశంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ సహకారం అందిస్తున్నారన్నారు. పర్యాటక రంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హోదా కల్పించడంతో కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలో ప్రఖ్యాత హోటల్స్, రిసార్ట్స్ రాష్ట్రానికి వచ్చాయని మంత్రి దుర్గేష్ వివరించారు. పారిశ్రామిక రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలన్నీ పర్యాటక రంగానికి ఇస్తామని చెప్పడంతో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే విశాఖ పట్నం, విజయవాడ, ఢిల్లీలో ఇన్వెస్టర్స్ సమ్మిట్ లు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి విశాల సముద్రతీరం, ప్రకృతి సౌందర్య ప్రాంతాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఇన్వెస్టర్లకు వివరించామన్నారు. తద్వారా 15కు పైగా ప్రసిద్ధ హోటల్స్ తో అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎంవోయూలు చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో పీపీపీ విధానంలో అన్ని పర్యాటక ప్రాంతాల్లో అందమైన హోటల్స్, రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల క్రీడాకారులను ఇక్కడికి రప్పించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రకే దక్కుతుందన్నారు. కీ.శే. పింగళి వెంకయ్య చేత రూపకల్పన చేయబడిన మువ్వన్నెల జెండాను 100 అడుగుల ఎత్తు ఏర్పాటు చేసిన ఘనత, తద్వారా దేశభక్తిని కల్గించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రదే అన్నారు.ప్రతి ఒక్కరిలో జాతీయత భావం పెంపొందేలా ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్ల మిషనరీ మోడల్ ప్రదర్శన ఏర్పాటు అద్భుతం అన్నారు.ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమంలో పాలు పంచుకునే అవకాశం కల్పించినందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీసీబీ చైర్మన్ రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందోలుఆలయంలో వన మహోత్సవము





**చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా చందోలు గ్రామంలో గల ఆలయంలో ప్రపంచ పర్యావరణ మహోత్సవం సందర్భంగా దేవత మొక్కలను నాటడం జరిగిందని ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై శివకుమార్ దంపత సమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారని ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వాములు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారనీ దేవస్థానముల కార్య నిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు నడుం బిగిద్దాం - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, కలంకౌంటర్ :** ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు ప్రతి ఒక్కరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతు బజారులో ప్రజలకు గుడ్డ బ్యాగులను కమిషనర్ పంపిణీ చేసి, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వినియోగం వలన మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే తిరుపతిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. కూరగాయలు కొనేందుకు వచ్చే వారందరూ గుడ్డ, జూట్ బ్యాగులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించిన అతిరథ మహారథులు



**తెనాలి,కలంకౌంటర్ :** తెనాలిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు సుందూరి ఉమామహేశ్వరరావు రాష్ట్ర మహాసభ కార్యదర్శి కుమార్తె నిశ్చితార్థం సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ,మహాసభ బిల్డింగ్ చైర్మన్ పెనుగొండ సుబ్బరాయుడు , రాష్ట్రఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వరరావు, అదనపు కార్యదర్శి గొంట్ల రామ్మోహన్ రావు, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు బత్తుల మురళి , ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** అవనిగడ్డలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో "అమ్మ పేరుతో ఒకే మొక్క-2" కార్యక్రమం పురస్కరించుకొని అవనిగడ్డ సీతాయిలంకలో ఉన్న ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహం-1 ఆవరణలో మొక్కలు నాటారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, ఎంపీడీఓ మరియా దేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మహమ్మద్ పర్వీన్ సుల్తానా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నియోజకవర్గయువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, ప్రతి మొక్క పెరిగినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అవనిగడ్డ మండలం మొత్తం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాల ప్రాంగణాల్లో 694 నీడనిచ్చే, మొక్కలు, పండ్ల మొక్కలు నాటినట్లు ఎంపీడీఓ మరియాదేవి తెలిపారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, కూటమి నాయకులు బండే రాఘవ, కర్రా సుధాకర్, షేక్ బాబావలి, బొప్పన పృథ్వీరాజ్, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, ఉపాధి పథకం ఏపీఓ కే.రవికుమార్, వార్డెన్ ఆర్.ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలంకౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మసుల బీచ్ ఫెస్టివల్ ప్రారంభం సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. ఫెస్టివల్ జరిగే మంగినపూడి బీచ్ ప్రాంగణంలో ఆవిష్కరణ అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే మసూల బీచ్ ఫెస్టివల్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.మచిలీపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.మన ఊరి పండుగ గా భావించి బీచ్ ఫెస్టివల్. గ్రాండ్ సక్సెస్ చేద్దామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల ప్రతినిధులు,ప్రముఖులు ,అధికారులు పాల్గొన్నారు.

## దక్షిణకోస్తా రైల్వే జీఎంగా సందీప్ మాథుర్

**అమరావతి,కలంకౌంటర్ :** విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జీఎంగా సందీప్ మాథు-ర్‌ను రైల్వే బోర్డు నియమించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సందీప్ మాథుర్ దిల్లీ రైల్వే సిగ్నల్ ఆధునికీకరణ ప్రాజెక్టు సారథిగా వ్యవహరిస్తున్నారు. విశాఖ రైల్వేజోన్‌పై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వచ్చేలా చూస్తామని విశాఖ ఎంపీ భరత్ తెలిపారు. వాల్తేర్ డివిజన్‌తో విశాఖ రైల్వే జోన్ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే జోన్ పనులు వేగవంతమయ్యేందుకు ఇది కీలక చర్య అని పేర్కొన్నారు.

## కేడిసిసి చైర్మన్ నెట్టెంకు శుభాకాంక్షలు తెలిపిన బండి





**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన లి నెట్టెం శ్రీ రఘురామ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అభినందన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ,రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజులి జనసేన పార్టీ నాయకులు కందుల ఫణి కోన ఏడుకొండలు కూటమి ప్రభుత్వంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద భోజనాలు పంపిణీ





**(పల్నాడు జిల్లా) కారంపూడి,కలంకౌంటర్ :** పట్టణంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద్ కమిటీ పర్యవేక్షణలో అన్నప్రసాద భోజనాలు పంపిణీ కి గర్రె కళ్యాణ్ సంతోష్ కుమార్, సూరే శశి కుమార్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఫ్రెండ్ సర్కిల్ కలిసి అన్న ప్రసాద్ భోజనాలకి సహకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద్ కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాదమహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, చింతా సుశీల, కజం రామలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, సువర్ణ, భాను తేజ, చింతా రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జాతర్లు, సభలు, సమావేశాల్లో నిఘాకు అత్యాధునిక డ్రోన్ - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్ :** జిల్లాలో నిర్వహించే సభలు, సమావేశాలు, జాతర్లలో మరింత నిఘాను ఏర్పాటుకు ప్రత్యేకంగా రూపొందించిన 2 టెథర్డ్ డ్రోన్ (Tethered Drone) ను రాష్ట్ర పోలీసుశాఖకు జిల్లాకు మంజూరు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. సాధారణ డ్రోన్స్ కు భిన్నంగా, ప్రత్యేక అవసరాలకు కోసం రూపొందించిన టెథర్డ్ డ్రోన్ పని తీరును జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఒక నిర్ధిష్ట ప్రదేశాల్లో నిర్వహించే సభలు, సమావేశాలు, జాతర్లలో మరింత నిఘాను ఏర్పాటు చేసేందుకు టెథర్డ్ డ్రోన్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ డ్రోన్ సుమారు 10గంటలపాటు గాలిలో తేలుతూ ఒక నిర్ధిష్ట ప్రదేశంలో జరిగే కార్యకలాపాలపై నిఘాఏర్పాటు చేసే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఎలక్ట్రిక్ పవర్ లేదా జనరేటరు సహాయంతో ఒక కేబుల్ ఆధారంగా డ్రోన్ పని చేస్తుందన్నారు. ఈ అత్యాధునకి డ్రోన్ సహాయంతో ఒక ప్రాంతంలో నిరంతర నిఘా ఏర్పాటు చేయడానికి, ఒక ప్రాంతంలో అకస్మాత్తుగా జరిగే విపత్తుల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు, మారుమూల ప్రాంతాల్లో కమ్యూనికేషన్ టవర్ గాను, ఇంటర్నెట్ సేవలందించేందుకు ఫ్లోటింగ్ టవర్ గాను ఉపయోగపడుతుందన్నారు. జి.పి.ఎస్. అవాంతరాలు ఉన్న ప్రదేశాల్లో కూడా ఈ డ్రోన్ పని చేసే సామర్థ్యంతోపాటు ఈ డ్రోను అదనంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం, డే/నైట్ విజన్ కెమెరా, ఎఐ కెమెరాలను కలిగి ఉన్నాయన్నారు. ధర్నాలు, నిరసనలు తెలిపే సమయంలో నిరసనకారులు లేదా పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టం కూడా ఈ టెథర్డ్ డ్రోన్ కు అమర్చబడి ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసుశాఖ అవసరాలను బట్టి ఈ టెథర్డ్ డ్రోన్ ను ప్రజలు ఎక్కువగా గుమిగూడే ముఖ్య వ్యక్తుల సభలు, సమావేశాలు, జాతర్లలో నిఘా ఏర్పాటు చేసేందుకు వినియోగించనున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఎ.వి.లీలారావు, డ్రోన్ పైలట్స్ నరేష్, వెంకటేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు గమనించగలరు

**అవనిగడ్డ,కలంకౌంటర్ :** శుక్రవారం ( 6 తేదీన )మంత్లీ షెడ్యూల్ లో భాగంగా అవనిగడ్డ మండలం నాగాయలంక రోడ్ లో గల కొత్త సబ్ స్టేషన్ పరిధిలోని 11KV అవనిగడ్డ 3(లంకమ్మమాన్యం)ఫీడర్ విద్యుత్ లైన్లపై వాలిన చెట్లకొమ్మలను ట్రిమ్ చేయటం కొరకు కొత్త సబ్ స్టేషన్ మరియు అవనిగడ్డ మండల పరిధిలోని అవనిగడ్డ గ్రామములో 3,5,6 వ వార్డులలో మరియు కొత్తపేట రామకోటిపురం, తిప్పపాలెం గ్రామములలో ఉదయం 07:00 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును. విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని స్థానిక ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. కృష్ణ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవమనుగడ సాధ్యం

-ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరుపతి,కలంకౌంటర్ :** పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తులో మానవ మనుగడ సాధ్యమవుతుందని, ఇందుకోసం మొక్కలు పెంచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సీతమ్మ రోడ్డు నందు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, కమిషనర్ ఎన్.మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదా శివం, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూదికుమారిలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన తిరుపతిలో పర్యావరణ పరిరక్షణ కొరకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. 5090 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. నాటిన మొక్కలను యువకులు, మహిళలు దగ్గరుండి కాపాడుకోవాలనీ అన్నారు. బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవాణ్ని నిర్వహించుకుంటున్నామని, ఒకసారి వాడి పడేసే ఫ్లాస్టిక్ కు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ పొల్యూషన్ తగ్గింపులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు హరితాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తున్నారని మనందరం వారికి సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడారు . పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి బాలాజి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా పులిగడ్డ ఆక్విడెక్టు అభివృద్ధి

– "ఐ లవ్ దివిసీమ" బోర్డు ప్రారంభం





**మోపిదేవి,కలంకౌంటర్ :** పులిగడ్డ ఆక్విడెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం మోపిదేవి వార్పు వద్ద "ఐ లవ్ దివిసీమ" నూతన బోర్డులను, ఉద్యానవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలి యుగంధర్ ఆర్థిక సహకారం రూ.40వేలతో ఈ ఉద్యానవనంలో అశోక, బ్లాక్ పాండా, రెడ్ మిర్చి, స్టెప్డ్ ట్రీ, ఫోక్స్టయిన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి కాలం నుంచి ఒకవైపు కృష్ణానది, మరోవైపు దివిసీమకు సాగునీరు అందించే ఆక్విడెక్టులతో ప్రకృతి రమణీయతకు నిలయంగా ఈ ప్రాంతం ఉండేదన్నారు. గత ఐదేళ్లలో కనీస నిర్వహణ లోపం, పాలకుల నిర్లక్ష్యంతో కళావిహీనంగా తయారైందన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వంలో ఒకవైపు రూ.కోటీ పది లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్ట్ సమగ్ర అభివృద్ధి, మరోవైపు వార్పు వద్ద జాతీయ రహదారిపై, కృష్ణా డబుల్ లైన్ కరకట్టపై వెళ్లే ప్రయాణికులకు, పర్యాటకులకు ఆహ్లాదభరిత వాతావరణం కనిపించేలా ఐ లవ్ దివిసీమ బోర్డులు, ఉద్యానవనం ఏర్పాటు చేసి మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ ఉద్యానవనంలో త్వరలో పూలమొక్కలు కూడా నాటించి, ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ పరిధిలో పచ్చదనం పెంచేందుకు దాతల సహకారంతో మరిన్ని మొక్కలు నాటుతామన్నారు. తద్వారా ఆక్విడెక్ట్ ప్రాంతం సర్వాంగ సుందరంగా పర్యాటకులను సేద తీర్చేలా రూపుదిద్దుతామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉపాధి పథకం ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటుతోందన్నారు. అయితే నాటిన ప్రతి మొక్కను సంరక్షించవలసిన బాధ్యత అధికారులు నిర్వర్తించాలని సూచించారు. అనేకమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం పచ్చదనాన్ని మట్టుబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ఎక్కడైనా ఒక చెట్టు కొట్టాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం నిద్ర మత్తు వదిలితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. వాల్టా చట్టాలు కచ్చితంగా అమలు చేసినప్పుడే పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నిర్వహించిన తాలూకు ఫలితాలు భావితరాలకు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ డీఈఈ ఎస్.అరుంధతి, ఏఈఈలు పొన్నూరు రవితేజ, దోవారి విజయ్ కుమార్, తానేటి ప్రసాద్, మొక్కల దాత మండలి యుగంధర్, కూటమి నాయకులు బండే రాఘవ, మండలి శేషు, మండలి శివప్రసాద్, మండలి సుధీర్, చెన్ను గాంధీ, నాగిడి రాంబాబు, మండలి రామకోటి, ఇరిగేషన్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన మండలి



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** సుపరిపాలన మొదలై ఏడాది వేడుకలు పురస్కరించుకొని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు సాయంత్రం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ బహుమతులు అందించారు. బుధవారం సాయంత్రం మహిళలకు కుర్చీలాట, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ఈ ఆటలో పాల్గొని మొదటి స్థానం కోసం పోటీ పడ్డారు. ముగ్గుల పోటీ మొదటి బహుమతి విజేతకు తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) రూ.3000 నగదు బహుమతి అందించారు. ద్వితీయ, తృతీయ విజేతలకు రైస్ కుక్కర్లు, టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుడు) పోటీల మొదటి, ద్వితీయ విజేతలకు కుక్కర్లు, కుర్చీలాట విజేత జట్టుకు, ఆయా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను మాజీ వైస్ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి సంయుక్త ఆధ్వర్యంలో అందించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, అన్నపరెడ్డి వెంకటస్వామి, కూనపరెడ్డి చంద్రశేఖర్ పర్యవేక్షించారు. కూటమి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే ఇంటూరి

- అందరి సహకారంతో హరిత కందుకూరు చేద్దాం





**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు పట్టణం పామూరు రోడ్డు కూడలిలో కందుకూరు పురపాల సంఘం ఆధ్వర్యంలో మొక్కల నాటింపు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటి, దానిని పెంచితేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలుగుతామన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా ఆపివేయాలని, వాడిన ప్లాస్టిక్ ను ఎక్కడ పడితే అక్కడ పారేయడం వల్ల భూమికి హానికరం, మానవ ఆరోగ్యానికి ముప్పుగా మారుతుందని తెలియజేశారు. హరిత కందుకూరు లక్ష్యంగా అందరం ముందుకెళ్లాలి అని పిలుపునిచ్చిన ఆయన, కందుకూరు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ టి. శ్రీ పూజ మాట్లాడుతూ పిల్లల్లో చిన్ననాటి నుంచే పర్యావరణంపై అవగాహన కల్పించాలి. మొక్కల పెంపకం ఒక నిత్యజీవితపు భాగంగా మారాలి అని సూచించారు. మొక్కల నాటిన అనంతరం విద్యార్థులు, అధికారులు కలిసి పర్యావరణం పై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, అటవీ శాఖ అధికారులు, మెప్మా సిబ్బంది, తెదేపా పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు గుర్రం మాల్యాద్రి, రఫీ, చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, అత్తోట మధుబాబు, పెంట్రాల సుబ్బారావు, గుర్రం మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# కొనసాగుతున్న కర్లపాటి ట్రస్ట్ వితరణ - పౌష్టికాహారం పంపిణీ



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** శ్రీ శ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ మాసానికి పౌష్టికాహార లోపం తో బాధపడుతున్న చిన్నారులకు ఐదు వేల రూపాయల నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరిగిందని కర్లపాటి ట్రస్ట్ చైర్మన్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ట్రస్ట్ కార్యాలయంలో ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులతోపాటు ఐదుగురు వయోవృద్ధులకు కూడా ఐదు వేల రూపాయల విలువైన నిత్యవసర వస్తువుల్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి దేసు రాంచందర్ సహకరించగా , జగ్గయ్యపేట సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టూరి నరసింహారావు, శ్రేయస్సు సంస్థ ప్రతినిధులు విజయ కుమారి, రాజశేఖర్, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఆర్డీవో మాధురి



**తిరువూరు,కలంకౌంటర్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు స్వచ్ఛ హరిత ఆంధ్ర–(వనమహోత్సవం2025)లో భాగంగా తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని పోతుల చెరువు వద్ద రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి , మున్సిపల్ చైర్ పర్సన్ నిర్మల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె.లక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, కౌన్సిలర్స్ మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు పునరకితం కావాలి - మెజిస్ట్రేట్ ఎన్ నిఖిల్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కందుకూరు అడిషనల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్ నిఖిల్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పునరు అంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓలేటి శ్రీధర్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ కే పవన్ కుమార్, జనరల్ సెక్రెటరీ సిహెచ్ మురళీధర్, సీనియర్ న్యాయవాదులు ఎం మహేశ్వరరావు, టీ తిరుమలరావు, ఎం బ్రహ్మయ్య, ఎస్కే మస్తాన్వలి, బి రోశయ్య, షేక్ సంశుద్దీన్, ఎస్కే జమీర్ భాష, ఎస్కే సుల్తాన్ భాష, డి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటికి బుద్ధప్రసాద్ సత్కారం



**విజయవాడ,కలంకౌంటర్ :** విలేఖరులు వృత్తి నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ కోరారు. గురువారం విజయవాడలో "సీ.రాఘవాచారి మీడియా అకాడమి" నూతన చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పదవీ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి నూతన చైర్మన్ సురేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.

# మిస్ తెలుగు అమెరికా పోటీలో విన్నర్ నిహారిక భవిరిశెట్టి కి అభినందనలు





**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** పెడనకు చెందిన భవిరిశెట్టి ఆనందరావు పావని దంపతుల కుమార్తె నిహారిక అమెరికా న్యూయార్క్ లో లాంగ్ ఐలాండ్ యూనివర్సిటీ నందు ఎంఎస్ చదువుతుంది. దక్షిణ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) వారు నిర్వహించిన మిస్ తెలుగు అమెరికా పోటీలో విజేతగా నిలిచిన నిహారిక కిరీటం పొందారు. ఈ సందర్భంగా పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మాట్లాడుతూ మిస్ తెలుగు అమెరికా విజేత నిహారిక ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి కావడం మాకెంతో ఆనందంగా ఉందని ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో అన్ని రంగాలలో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ మిస్ తెలుగు అమెరికా విజేత నిహారిక కు వారి కుటుంబ సభ్యులకు ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి పెడన మండల ఆర్యవైశ్య సంఘం పెడన ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం





**కడప,కలంకౌంటర్ :** కడప వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సాయి పేట లోని ప్రభుత్వ పాఠశాల మఠంట బడిఊలో మొక్కలు నాటారు . ఈ సందర్భంగా క్లబ్ శాశ్వత గౌరవ అధ్యక్షులు, వాసవియన్ పడుచూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణం మన జీవనానికి ఆధారం అని ప్రతి జీవికి అవసరమైన వనరులను అందిస్తుందన్నారు . ప్రతి ఒక్కరూ తమ నివాస ప్రాంతాల తొ పాటు అవకాశం ఉన్న చోట మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు దరిశా శ్రీనివాసులు, కోశాధికారి మాడి శెట్టి నారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్స్ లేపూరి మహేష్,నారాయణ సురేష్, సభ్యులు మునగా రాఘవ, పాఠశాల సభ్యులు, సుబ్బారాయుడు, జీవ్వాది చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వసతి గృహాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

- నియోజకవర్గంలో 18 వసతి గృహాల అభివృద్ధి



**అవనిగడ్డ,కలంకౌంటర్:** పేద విద్యార్థుల వసతి గృహాల అభివృద్ధిపై ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. గురువారం అవనిగడ్డలోని సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహం–1లో రూ.పదకొండు లక్షలతో చేపట్టిన పనులను వెంకట్రామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పద్దెనిమిది హాస్టళ్లకు పూర్తి స్థాయి మరమ్మత్తుల పనులు ముగింపు దశకు వచ్చాయన్నారు. వసతి గృహాల భవనాలకు పెయింటింగ్, మరుగుదొడ్లకు నీటి వసతి పునరుద్దరణ, వంట గదికి టైల్స్ ఏర్పాటు పనులతో పాటు అవసరమైన హాస్టళ్లలో గదుల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ మరియాదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మహమ్మద్ పర్వీన్ సుల్తానా, వార్డెన్ ఆర్.ప్రసాదరావు, కూటమి నాయకులు బండే రాఘవ, కర్రా సుధాకర్, షేక్ బాబావలీ పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మంత్రి కొల్లు రవీంద్ర








**మచిలీపట్నం,కలంకౌంటర్:** రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ , జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పర్యావరణ దినోత్సవ సందర్భంగా మంగినపూడి బీచ్ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది వింజమూరి శివరాం హఠాన్మరణం




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రముఖ సీనియర్ న్యాయవాది, సంఘ సేవకుడు స్వర్గీయ వింజమూరి శివరాం మరణం తీరని లోటని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, దివి పోతురాజు అన్నారు. వింజమూరి శివరాం(69 ) మృతి బాధాకరమైనదని పలువురు పుర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. గురువారం స్వర్గీయ వింజమూరి శివరాం మృతదేహానికి నివాళు లర్పించి, వింజమూరి శివరాం సేవలను స్మరించుకున్నారు. వింజమూరి మరణం తీరని లోటని, బ్రాహ్మణ సేవా సంఘం, త్రిపుర సుందరి ఫౌండేషన్ సంతాపం తెలిపింది. శిశువిద్య మందిరం సెక్రటరీగా వింజమూరి ఎనలేని సేవలందించారన్నారు. వింజమూరి శివరాం భార్య, వింజమూరి లలిత కుమారి, కుమార్తె, వింజమూరి రోచిష్ణ రత్నకు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, సుధాకర్, సీనియర్ న్యాయవాదులు, కె. హేమంత్ కుమార్, రఫీ, సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు, డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య, కొమరగిరి చంద్రశేఖర్, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, మోపర్తి సుబ్రమణ్యం, పి. వి. ఫణి కుమార్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, శివరాం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉదయపు నడక మిత్రమండలి , మహిళా విభాగం ఆధ్వర్యంలో 27వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఎల్ మోజెస్ సహకరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు జల్లు మురళి నాథ్, ట్రెజరర్ వేద లక్ష్మి నరసింహం ,జోన్ చైర్మన్ కారుమూరి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కి ఘన స్వాగతం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రాష్ట్ర పర్యాటక శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు మచిలీపట్నం బైపాస్ రోడ్డు మూడు స్తంభాల సెంటర్ వద్ద ఘన స్వాగతం పలికిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ,జనసేన పార్టీ శ్రేణులు

# ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత అని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి లక్ష్మి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి చెట్టు, నీటి బొట్టు, గాలి విలువను గుర్తించాల్సిన అవసరం ఉంది. మన భవిష్యత్తు తరాల కోసం శుభ్రమైన, హరితమయమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు అందరం కలసి అడుగేద్దాం అని పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అధ్యాపకులు సుందర లక్ష్మి, పార్వతి విద్యార్థులు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన మంత్రి పార్థసారథి







**నూజివీడు,కలంకౌంటర్ :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నూజివీడు నగరంలో మొక్కలు నాటి ప్రజానీకంతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.

# మొక్కలు నాటిన ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం కోనేరు యందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేవస్థానం కోనేరు యందు వనం - మనంకార్యక్రమంలో భాగంగా చెట్ల పెంపకం( గ్రీనరీ ) గాను ఆలయ డిప్యూటీ కమిషనర్ ,కార్యనిర్వణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, లోకేష్ యువసేన అధ్యక్షుడు మాటూరి దీపు తదితరులు పాల్గొన్నారు.

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com